క్లుప్తంగా

ఉపాధి హామీ పనులు కల్పించాలి



నిజామాబాద్ సిటీ: కేంద్ర ప్రభుత్వం పట్టణాల్లో కూడా ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు డిమాండ్ చేశారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో గురువారం పార్టీ శిక్షణా తరగతులు నిర్వహించారు. గ్రామాల్లో ఎలాంటి పనులు లేక ప్రజలు పట్టణాలకు తరలుతున్నారని, అలాగే పట్టణాల్లో కూడా ఉపాధి లభించక అనేక మంది కుటుంబ పోషణ కోసం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారి కోసం ఉపాధి హామీ పనులు ప్రారంభిస్తే పేదరికం తగ్గుతుందని అన్నారు. నగరంలోని పలు కాలనీలు సమస్యలకు నిలయాలుగా మారుతున్నాయని,మౌలిక వసతులు కల్పించాలనికోరారు. సమావేశంలో సుజాత,నరేశ్,అనిత,దీపిక, శ్రీదేవి,సంధ్య,శంషుద్దీన్,అంజయ్యపాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికల్లో 60 శాతం సీట్లు గెలుచుకుంటాం



డిచ్‌పల్లి: త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ 60 శాతం సీట్లను గెలుచుకుంటుందని నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ధీమా వ్యక్తం చేశారు. డిచ్‌పల్లి ఖిల్లా గ్రామంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కోర్టు మొట్టికాయలు వేయడంతో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అంటూ హడావిడి చేస్తుందే తప్ప అమలుకు నోచుకోదని విమర్శించారు. అసెంబ్లీలో బీసీ తీర్మానం చేసిన వెంటనే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లినట్లయితే ఇప్పటికే బీసీ రిజర్వేషన్ బిల్లు పాస్ అయ్యేదన్నారు. ఒకవేళ తెలంగాణలో నోటిఫికేషన్ ఇస్తే బీఆర్‌ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని, స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి అధికశాతం సీట్లు గెలుచుకొని గులాబీ జెండా ఎగురవేస్తామన్నారు. మాజీ జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, బీఆర్‌ఎస్ నాయకులు సాంబారి మోహన్, గజవాడ జైపాల్, దాసరి లక్ష్మీనర్సయ్య, కృష్ణ, పద్మారావు, సాయిలు, ప్రతాప్ రెడ్డి, తోట సాయిలు, వినోద్, బాలేకర్ ప్రవీణ్, రవి, బూస బక్కన్న, గిరి పాల్గొన్నారు.

ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తే సహించం



నిజామాబాద్ సిటీ: ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని కేంద్రం చూస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్రి వెంకటేశ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రోజుకు రెండుసార్లు పనులు చేస్తున్న ఫొటోలు అప్‌లోడ్ చేయాలనే నిబంధన క్షేత్రస్థాయిలో ఇబ్బందికరంగా మారిందని, కూలీలకు నిర్ణయించిన ధర ఇవ్వడం లేదన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలన్న ఆలోచనని వెనక్కు తీసుకోవాలన్నారు. సమావేశంలో పెద్ది వెంకట్రాములు, గోశంలక్ష్మి, నర్ర శంకర్, గోవర్ధన్, సాయిలు, రాములు, రాజు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	102,340	వెండి(కిలో)	1,19,100
22 క్యారెట్స్	93,810	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	30	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	50	80
బీరకాయ	30	50	దోసకాయ	10	20
దొండకాయ	20	40	ఆలుగడ్డ	25	50
బీర్నీసుకాయ	50	80	గోబిగడ్డ	15	30
కాకరకాయ	30	50	గోబిపువ్వు	30	60
వంకాయ	20	40	బీట్‌రూట్	30	60
పాలకూర	10	20	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	చామగడ్డ	30	50
కొత్తిమీర	10	20	చిక్కుడుకాయ	40	70
పుదీనా	60	90	గోరుచిక్కుడు	40	80
క్యాప్సికం	50	90			

–సుభాష్‌నగర్

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- ట్రైయినీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి
- మురికివాడల్లో పర్యటన



సారంగపూర్‌లో పర్యటిస్తున్న ట్రైయినీ కలెక్టర్



పాములబస్తీ కాలనీవాసులతో మాట్లాడుతున్న ట్రైయినీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి

నిజామాబాద్ సిటీ: ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ట్రైయినీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి సూచించారు. మున్సిపల్ పరిధిలోని మురికివాడలను ట్రైయినీ కలెక్టర్ మున్సిపల్ ఇన్‌చార్జి ఎంహెచ్‌వో రవిబాబుతో కలిసి గురువారం పర్యటించారు. అర్సపల్లి, పాముల బస్తీ, చంద్రశేఖర్ కాలనీ, సారంగపూర్, అహ్మద్‌పుర, పలు కాలనీల్లో కాలినడకన పర్యటిస్తూ కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రతపై స్థానికులతో మాట్లాడారు. పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది అందుబాటులో ఉంటున్నారా, చెత్తను ప్రతీరోజు తీసుకెళ్తున్నారా లేదా అని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. పాములబస్తీలో పర్యటించి కాలనీవాసులతో మాట్లాడారు. కాలనీ మహిళలు బహిర్భూమికి ఇబ్బందులు పడుతున్నామని కమ్యూనిటీ టాయిలెట్లు నిర్మించాలని కోరారు. స్థలం ఉన్నవారికి వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించి ఇవ్వాలని కోరారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కాలనీవాసులు తడి, చెత్తను వేర్వేరు చేసి ఇంటింటికి వచ్చే చెత్త వాహనాల సిబ్బందికి అందించాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నీటిని నిలువ ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే తొలగింపు చర్యలు చేపట్టాలన్నారు. ట్రైయినీ కలెక్టర్ శానిటరి ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, జవాన్లు, సిబ్బంది ఉన్నారు.

ప్రమాదకరంగా మూలమలుపులు



సిరికొండలో ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు



హెచ్చరిక బోర్డు లేని మూలమలుపు

- సిరికొండలో హెచ్చరిక బోర్డులు కరువు
- ఇబ్బందిపడుతున్న వాహనదారులు

సిరికొండ: మూలమలుపులు ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. సిరికొండ మండల కేంద్రం నుంచి చీమన్‌పల్లి వెళ్లే మార్గంలో అటవీ ప్రాంతంలో మూలమలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. మూలమలుపుల వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయకపోవడంతో మలుపులు తెలియక ప్రయాణికులు అయోమయానికి గురవుతున్నారు. మూలమలుపుల వద్ద రోడ్డు విస్తారంగా లేకపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడాల్సి వస్తోంది. ఈ మార్గం గుండా పందిమడుగు, చీమన్‌పల్లి, జినిగ్యాల, దుప్య తాండ, తాటిపల్లి గ్రామాలతో పాటు పదుల మేర తండాలకు చెందిన ప్రజలు నిత్యం మండల కేంద్రానికి, జిల్లా కేంద్రానికి రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో పాటు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంతో పాటు, వేములవాడ పుణ్య క్షేత్రానికి ఈ మార్గం చాలా దగ్గరవుతుంది. నిజామాబాద్–1 డిపో బస్సు తాటిపల్లి వరకు, సిరిసిల్ల, వేములవాడ డిపోలకు చెందిన ఆర్టీసీ బస్సులు సిరికొండ వరకు నడుస్తుంటాయి. ఈ మార్గంలో మండల కేంద్రం నుంచి మైసమ్మ గుడి వరకు ఐదు కిలో మీటర్లకు పైగానే అటవీ ప్రాంతం ఉంది. రాత్రి వేళలో అటవీ ప్రాంతంలో మూలమలుపుల వద్ద ప్రయాణం ఇబ్బందిగా ఉందని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూలమలుపుల వద్ద ద్విచక్ర వాహనంపై నుంచి అదుపుతప్పి పడిపోయి గాయాలైన ఘటనలు నెలకొన్నాయి. మూలమలుపులు తెలిసేలా హెచ్చరిక బోర్డులు, రేడియం స్టిక్కర్లను ఏర్పాటు చేయాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదం పొంచి ఉంది



మా గ్రామం చీమన్‌పల్లి నుంచి మండల కేంద్రానికి వెళ్లే మార్గంలో మూలమలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. మూలమలుపులు తెలిసేలా హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో కొత్తగా వచ్చేవారు ఇబ్బంది పడుతున్నారు. ద్విచక్రవాహనదారులు అదుపుతప్పి పడిపోయి గాయాలపాలవుతున్నారు. రేడియం స్టిక్కర్లను, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి.

– జితేందర్‌సింగ్, మాజీ సర్పంచ్, చీమన్‌పల్లి

అటవీ భూముల కబ్జాకు అడ్డుకట్ట



మల్కాపూర్ తండా అడవిలో కందకం తీస్తున్న అటవీశాఖ అధికారులు(ఫైల్)

- చదును చేసేందుకు యత్నించిన వారిపై కేసులు



అధికారులు స్వాధీనం చేసుకొని చదును చేసిన భూమి

నిజామాబాద్ రూరల్: అటవీ భూముల కబ్జాకు గురికాకుండా సంబంధిత శాఖ అధికారులు అడ్డుకట్ట వేస్తున్నారు. అటవీ ప్రాంతాలకు సమీపంలోని గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించారు. నిత్యం పర్యటిస్తూ ఒకవైపు అటవీ సంరక్షణపై అవగాహన కల్పిస్తూనే మరోవైపు భూ ఆక్రమణలకు గురికాకుండా నిఘా పెడుతున్నారు. నిజామాబాద్ రూరల్ మండలంలో అటవీ ప్రాంతానికి సమీపంలో ఐదారు గ్రామాలుంటాయి. ఇటీవల మల్కాపూర్ తండా సమీపంలోని అటవీ భూమిని పలువురు వ్యక్తులు ట్రాక్టర్ల సహాయంతో చదును చేశారు. ఈ విషయం తెలుసుకున్న అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని 17 మందిపై కేసులు నమోదు చేశారు.

కఠిన చర్యలు తీసుకుంటాం

అటవీ సంపదను కొల్లగొడితే కఠిన చర్యలు తీసుకుంటాం. అటవీ భూమిని చదును చేసిన 17 మందిపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేశాం. చెట్లు నరకడం, ఇసుక, తునికాకు సేకరించడం, వణ్యప్రాణులను వేటాడితే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతాం.

– సంజయ్ గౌడ్, నార్త్ రూరల్ ఎఫ్‌ఆర్‌వో

ఐదు ఎకరాలు కబ్జా చేశారు

మల్కాపూర్ తండాలో ఐదు ఎకరాల భూమి కబ్జాకు గురైంది. కబ్జా చేసిన 17మందిపై ఎఫ్ఆర్ఐ నమోదు చేశాం. నార్త్ మండలంలో ఇద్దరిపై కేసు నమోదైంది. అటవీ సంపదను కొల్లగొడితే ఎంతటి వారైనా సహించేది లేదు.

– రాధిక, సౌత్ మండల ఎఫ్ఆర్‌వో

27న మహాయాగం

నిజామాబాద్ రూరల్: నగరంలోని ఆర్యనగర్‌లో ఈ నెల 27న శ్రీరుద్ర సహిత లక్ష్మీ సుదర్శన మహాయాగం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గురుచరణ్, శ్రీకాంత్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విశ్వశాంతి కోసం చేపట్టే ఈ యాగాన్ని శ్రీ వేద విద్యానంద స్వాములతో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. గోపూజ, యాగశాలప్రవేశము, అఖండ దీపారాధన, ప్రణవపతాకావిష్కరణ, కలశస్థాపన, యంత్ర ప్రతిష్ఠ, గణపతి, నవగ్రహ, నక్షత్ర మండపారాధన, అగ్ని ప్రతిష్ఠ, నవగ్రహ, శ్రీ రుద్ర సహిత లక్ష్మీ సుదర్శన యాగం, జయాది హోమం, పూర్ణాహుతి, పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

యూరియా కొరత లేదు



జక్రాన్‌పల్లి: మండలంలో యూరియా కొరత లేదని మండల వ్యవసాయ అధికారిణి దేవిక అన్నారు. గురువారం జక్రాన్‌పల్లి మండలంలోని సొసైటీలు, ప్రైవేటు ఎరువుల దుకాణాలను ఏవో తనిఖీ చేశారు. మండలానికి అవసరమైన యూరియా, కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎప్పటికప్పుడు మండల రైతులకు అవసరమైన యూరియాను జిల్లా యంత్రాంగం ద్వారా రైతులకు అందజేస్తున్నామన్నారు. రైతులు అవసరం మేరకే యూరియాను తీసుకువెళ్లాలని సూచించారు. రైతులు ఏఈవోల వద్ద ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతగా అందించాలి



నిజామాబాద్‌అర్బన్: అర్సపల్లి ప్రభుత్వ హైస్కూల్‌లో సమస్యలను పరిష్కరించాలని యూఎస్ఎఫ్ఐ నగర కమిటీ నాయకులు గురువారం డిమాండ్ చేశారు. అర్సపల్లి ప్రభుత్వ హైస్కూల్‌లో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా యూఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి మహేశ్ మాట్లాడుతూ.. పాఠశాలలో అనేక సమస్యలు ఉన్నాయని మధ్యాహ్న భోజనం నాణ్యతగా లేదన్నారు. తెలుగు, ఇంగ్లిష్ మీడియం విద్యార్థులు 200పైగా ఉండటం వలన తరగతి గదులు సరిపోవడంలేదన్నారు. అధికారులు వెంటనే స్పందించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి మహేశ్, నాయకులు విశాల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

పీఎం ఫసల్‌బీమా యోజనను అమలు చేయాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

సుభాష్‌నగర్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం ఫసల్‌బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పాటుకూరి తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పది డిమాండ్లపై కలెక్టరేట్ ఏవో ప్రశాంత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో రూ. రెండు లక్షల వరకు రుణమాఫీని ఎలాంటి ఆంక్షలు లేకుండా వర్తింపజేయాలన్నారు. అర్హులైన వారికి వ్యవసాయ యంత్ర పరికరాలు సబ్సిడీపై అందించాలని, రైతు భరోసాను కౌలు రైతులకు అందించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నూతుల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు హరీశ్‌రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు, కిసాన్ మోర్చా పదాధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి



జలాల్‌పూర్‌లో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంఈవో సేవుల

నిజామాబాద్ రూరల్: మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని మండల విద్యాధికారి సేవులా పేర్కొన్నారు. గురువారం మండలంలోని జలాల్‌పూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. రోజువారిగా మెనూ ప్రకారం భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తున్న పాఠ్యంశాల గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

పాఠశాల సమస్యలను పరిష్కరించాలి



బోర్గాం(పి)లో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న నాయకులు

మోపాల్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించి సమస్యలను పరిష్కరించాలని టీజీవీపీ నగర అధ్యక్షుడు అఖిల్ డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం నగరశివారులోని బోర్గాం(పి) ప్రైమరీ, హైస్కూల్‌లో టీజీవీపీ బృందం పరిశీలించింది. విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని పరిశీలించి, వారితో కలిసి భోజనం చేశారు. ప్రాథమిక పాఠశాలలో మెనూను పాటించడం లేదని, కేవలం అన్నం, సాంబారుతో సరిపెడుతున్నారని ఆరోపించారు. గుడ్డును విద్యార్థులకు అందించడంలేదన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తామని తెలిపారు. సకాలంలో ఎండీఎం బిల్లులు చెల్లించేలా ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సుజిత్, మహేశ్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ జన్మదిన వేడుకలు



జిల్లా కార్యాలయంలో మొక్క నాటుతున్న నాయకులు



డిచ్‌పల్లి ఖిల్లా రామాలయంలో కేక్ కట్ చేస్తున్న రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నిజామాబాద్‌అర్బన్/ డిచ్‌పల్లి/ నిజామాబాద్ రూరల్: బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, నాయకులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి ఖిల్లా రామాలయంలో కేటీఆర్ కుటుంబ సభ్యుల పేరున పార్టీ నాయకులు అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బాజిరెడ్డి జగన్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సాంబరి మోహన్, గజవాడ జైపాల్, దాసరి లక్ష్మీనర్సయ్య, కృష్ణ, పద్మారావు, సాయిలు, రాజు, శ్రీనివాస్, భోజన్న, రాజన్న, లింగం, మహిపాల్, అంజయ్య, గంగాదర్, నగేశ్, గీత, శంకర్, ప్రతాప్ రెడ్డి, సాయిలు, సుదాం, యూసుఫ్, కార్యకర్తలు పాల్గొన్నారు. సారంగాపూర్ ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో 13వ డివిజన్ అధ్యక్షుడు అక్బర్‌నవాజొద్దీన్ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.

'ఆంధ్రప్రదేశ్ జలదోపిడీని అడ్డుకుందాం'



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న శ్రీను రాథోడ్

తెయూ(డిచ్‌పల్లి): పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల గోదావరి జలాలను రాయలసీమకు తరలించడం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కుట్రపూరితంగా నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ యూనివర్సిటీ బీఆర్‌ఎస్వీ అధ్యక్షుడు శ్రీను రాథోడ్ అన్నారు. గురువారం తెయూ క్యాంపస్ సెంట్రల్ లైబ్రరీ వద్ద విద్యార్థులకు బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు జరిగే నష్టాన్ని ఆయన వివరించారు. తెలంగాణలో సీఎం రేవంత్రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గోదావరి జలాల దోపిడీకి ప్రయత్నాలు ప్రారంభించారని ఆరోపించారు. ఈ ప్రయత్నాలకు బీజేపీ పచ్చజెండా ఊపిందని విమర్శించారు. ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజేంద్రప్రసాద్, రంగస్వామి, రాజు, ప్రకాశ్, ఆకాశ్, మల్లేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్‌ను కేంద్రం ఆమోదించాలి



గోడప్రతులను ఆవిష్కరిస్తున్న నాయకులు

నిజామాబాద్‌నాగారం: తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం ఇవ్వాలనుకున్న రిజర్వేషన్లను కేంద్రం వెంటనే ఆమోదించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ డిమాండ్ చేశారు. గోవా రాష్ట్రంలో ఆగస్టు 7న నిర్వహించే అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ రూపొందించిన గోడప్రతులను గురువారం కేర్ డిగ్రీ కళాశాలలో ఆవిష్కరించారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ రంగాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. సభను బీసీలు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కరిపె రవీందర్, దర్శనం దేవేందర్, కొయ్యాడ శంకర్, అన్నయ్య, శ్రీలత, బగ్గలి అజయ్, విజయ్, బసవసాయి, కొట్టూరు చంద్రకాంత్, జయ, బాలన్న, సదానంద్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

ఆర్మూర్‌టౌన్: విద్యార్థులు మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా ఎదగాలని అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలను గురువారం తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. తరగతి గదులకు వెళ్లి ఉపాధ్యాయులు ఏ విధంగా బోధిస్తున్నారో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంటశాల, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం మున్సిపల్ కార్యాలయాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మున్సి పల్ కమిషనర్ రాజు, పాఠశాల హెచ్ఎం లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యాయులు , సిబ్బంది ఉన్నారు.

పీఆర్సీని అమలు చేయాలి



సభ్యత్వ నమోదు చేస్తున్న నాయకులు

నిజామాబాద్‌అర్బన్: పీఆర్సీని వెంటనే అమలు చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ధర్మేందర్, శ్రీకాంత్ డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో అర్బన్ కార్యదర్శి మల్లయ్య, అఫ్జల్ బేగ్ కాంతారావు, సాయిబాబా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.